# సమయానుకూలంగా ఎన్నుకునేవి.. నిరంతరం పని చేసేవి



గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

- శాసనాలు రూపొందించటం, విత్త పాలన, పరిపాలనను పర్యవేక్షించడం పార్లమెంటరీ వ్యవస్థలో ముఖ్య విధి. ప్రభుత్వ కార్యకలాపాలు, ప్రభుత్వ వ్యయ పరిణామం, నానాటికీ సాంకేతికమవుతున్న పాలనా ప్రక్రియ మొదలైన అంశాలన్నీ పార్లమెంటుకున్న విలువైన కాలంపై ఒత్తిడి తెస్తున్నాయి. అందువల్ల పార్లమెంటు తరఫున నిపుణులైన, సమర్థులైన కొంతమంది సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పరిపాలనపై నిరంతర నియంత్రణ కొనసాగించడం జరుగుతుంది. ప్రభుత్వ పాలనపై, ప్రభుత్వ విత్త నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడానికి ఈ కమిటీలు ఉపయోగపడుతాయి.
- భారత రాజ్యాంగంలో పార్లమెంటు కమిటీలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను ఏర్పరచలేదు. కానీ ప్రకరణ 88, 105లో వీటి పరోక్ష ప్రస్తావన ఉంది.
- స్వాధికారాలను ప్రస్తావించిన ఈ ప్రకరణలో స్వాధికారాలు పార్లమెంటు కమిటీలకు కూడా వర్తిస్తాయని పేర్కొనడం జరిగింది.
- ఈ కమిటీలు సభ చేత ఎన్నుకోబడతాయి లేదా సభాధ్యక్షుల చేత ఎంపిక చేయబడతాయి.
- ప్రతి కమిటీ ఒక చైర్మన్ అధ్యక్షతన పని చేస్తుంది.

### లక్షణాలు - నిర్మాణం

- కమిటీ తన నివేదికను స్పీకర్‌కు లేదా చైర్మన్‌కు సమర్పిస్తుంది.
- ప్రతి కమిటీ లోక్‌సభ/రాజ్యసభల చేత సమకూర్చిన కార్యాలయాన్ని వినియోగించుకుంటుంది.
- పార్లమెంటరీ కమిటీ సభ్యత్వం ఆయా పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఉంటుంది.
- పార్లమెంటు కమిటీల్లోని సభ్యులను ఆయా సభల్లో ఒక తీర్మానం ద్వారా ఎన్నుకోవడం గాని లేదా సభాధ్యక్షుల చేత నియమించబడటం గాని జరుగుతుంది.
- ఆర్థిక కమిటీలోని సభ్యులందరూ నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికవుతారు.
- ఈ కమిటీల చైర్మన్‌ను సంబంధిత సభాధ్యక్షుడు నియమిస్తారు. ఒకవేళ సభాధ్యక్షుడు కమిటీలో సభ్యుడైతే అతడే ఆ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తాడు.
- కమిటీలోని మొత్తం సభ్యుల్లో 1/3 వంతును కోరమ్‌గా పరిగణిస్తారు.
- తమకు సహాయపడటానికి కొన్ని ఉప కమిటీలను కూడా పార్లమెంటరీ కమిటీలు నియమించుకోవచ్చు.

### పార్లమెంటరీ కమిటీలు-రకాలు

భారతదేశంలో రెండు రకాల కమిటీలున్నాయి.

1. స్థాయీ కమిటీలు(Standing Committee)
2. తాత్కాలిక కమిటీలు (Adhoc Committee)

**స్థాయీ కమిటీలు**

- ప్రతి సంవత్సరం లేదా సమయానుకూలం గా ఆయా సభలతో ఎన్నుకోబడతాయి. ఇవి నిరంతరంగా పని చేస్తుంటాయి. సభ్యులు మాత్రం మారుతుంటారు. వీటిలో లోక్‌సభ, రాజ్యసభల నిష్పత్తి 2:1లో ఉంటుంది.

### తాత్కాలిక కమిటీలు

- అవసరాన్ని బట్టి ఆయా సమయాల్లో ఏర్పడతాయి. వీటిని సభాధ్యక్షులు సభల తీర్మానం ద్వారా ఏర్పాటు చేస్తారు. ఇవి తమ నివేదికను సమర్పించగానే రద్దవుతాయి.

### స్థాయీ కమిటీలు రెండు రకాలు

ఎ. **సాధారణ కమిటీలు** (Ordinary Committes)

బి. **ఆర్థిక కమిటీలు** (Financial Committees)

- ఆర్థికేతర విషయాలను పరిశీలించే కమిటీలను సాధారణ కమిటీలంటారు. ఆర్థిక విషయాలను మాత్రమే పరిశీలించే కమిటీలను ఆర్థిక కమిటీలు అంటారు.
- స్థాయీ కమిటీలను విధుల పరంగా కింది విధంగా వర్గీకరించవచ్చు.
- విచారణ కమిటీలు- విజ్ఞాపన కమిటీ, స్వాధికారాల కమిటీ, ఎథిక్స్ కమిటీ.
- నియంత్రణ, పర్యవేక్షణ కమిటీలు- ప్రభుత్వ వాగ్దానాలపై కమిటీ, దత్త శాసనాలపై కమిటీ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ, మహిళా సాధికారిక కమిటీ, లాభదాయక పదవులపై కమిటీ.
- రోజువారీ కార్యక్రమాలు, సభా వ్యవహారాల కమిటీలు- రూల్స్ కమిటీ, సభ్యుల గైర్హాజరు కమిటీ, ప్రైవేట్ మెంబర్స్ బిల్లుపై కమిటీ, సభా వ్యవహారాల సలహా కమిటీ.
- హౌస్ కీపింగ్ కమిటీలు లేదా సేవా కమిటీలు - జనరల్ పర్పస్ కమిటీ, హౌస్ కమిటీ, లైబ్రరీ కమిటీ, సభ్యుల జీతభత్యాలు, అలవెన్సుల కమిటీ.

### ఆర్థిక కమిటీలు

**ప్రభుత్వ ఖాతాల కమిటీ**

- ఇది పార్లమెంటరీ కమిటీల్లో అతి ప్రాచీనమైన కమిటీ. ఈ కమిటీని 1921లో ఏర్పాటు చేశారు. ఇది పార్లమెంటరీ సంయుక్త కమిటీ. ఇందులో మొత్తం 22 మంది సభ్యులుంటారు. 15 మంది లోక్‌సభ నుంచి, ఏడుగురు రాజ్యసభ నుంచి ఆయా సభల సభ్యులచేత నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక సంవత్సర కాలానికి ఎన్నికవుతారు.
- సాధారణంగా రెండు సంవత్సరాల వరకు కొనసాగుతారు. మంత్రులు ఈ కమిటీల్లో ఉండటానికి అర్హులు కారు. ఈ కమిటీ చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు.
- అయితే 1967లో ప్రారంభమైన సంప్రదాయం ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యుడిని చైర్మన్‌గా నియమిస్తున్నారు.

### ప్రభుత్వ ఖాతాల కమిటీ-విధులు

- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను ఆధారంగా చేసుకొని కింది అంశాలను పరిశీలిస్తుంది.
- ఖాతాల్లో చూపిన వ్యయం, చట్టబద్ధంగా ఉద్దేశించిన అంశాల కోసం ఖర్చు పెట్టారా లేదా అని పరిశీలించడం.
- పార్లమెంటు ఆమోదించిన ఉపకల్పన బిల్లును అనుసరించి ప్రభుత్వ వ్యయం ఉన్నదో లేదో పరిశీలించడం.
- పునర్ వ్యయం నిబంధనల మేరకు అర్హత కలిగిన అధికారుల ఆజ్ఞానుసారంగా జరిగిందో లేదో పరిశీలించడం.
- ప్రభుత్వ, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదికలను పరిశీలించడం.
- ఈ కమిటీకి సాంకేతిక, ఇతరత్రా సలహాల ను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందిస్తారు. అందుకే ఇతన్ని ఈ కమిటీకి స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, తత్వవేత్తగా పరిగణిస్తారు.

### అంచనాల కమిటీ

- అంచనాల కమిటీని 1950లో ఆనాటి ఆర్థిక మంత్రి జాన్ మథాయ్ సిఫారసు మేరకు పార్లమెంటు ఏర్పాటు చేసింది. ఇందులో 30 మంది సభ్యులుంటారు. సభ్యులందరూ ఒక సంవత్సర కాలానికి లోక్‌సభ నుంచి మాత్రమే ఎన్నికవుతారు.
- మంత్రులు ఇందులో సభ్యులుగా ఉండొద్దు. ఈ కమిటీ చైర్మన్‌ను స్పీకర్ నియమిస్తారు. సంప్రదాయంగా మూడు సంవత్సరాలు కొనసాగుతారు. అంటే 1/3వ వంతు మంది పదవీ విరమణ చేస్తారు.

**విధులు**

- ప్రభుత్వ అంచనాలను దృష్టిలో పెట్టుకుని పొదుపును పాటించడం, వ్యవస్థలను అభివృద్ధిపరచడం, పాలనా రంగంలో సంస్కరణలను సూచించడం.
- పొదుపును పెంపొందించడానికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించడం.
- ఆయా అంచనాల కింద కేటాయించిన నిధులు, దాని పరిధిలో ఉందో లేదో పరిశీలించడం.
- అంచనాలు ఏ రూపంలో పార్లమెంటుకు సమర్పించాలో సూచించడం.
- అంచనాల సంఘం తన నివేదికను లోక్‌సభకు సమర్పిస్తుంది.

**గమనిక:** ప్రభుత్వ ఖాతాల కమిటీని, అంచనాల కమిటీని 'కవలల కమిటీ' అంటారు. కారణం ఈ రెండు కమిటీల విధుల్లో తేడా ఉండకపోవడమే. అలాగే దీన్ని 'నిరంతర పొదుపు కమిటీ' అని కూడా అంటారు.

జీబీకే పబ్లికేషన్స్
హైదరాబాద్, 8187826293

## ఆర్‌పీఎఫ్‌లో 4,660 ఖాళీలు




- ఎస్ఐ- 452 ఖాళీలు
- కానిస్టేబుల్- 4,208 పోస్టులు
- రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 4660. వీటిలో ఎస్ఐ- 452, కానిస్టేబుల్- 4208 ఖాళీలు ఉన్నాయి.
- **పోస్టులు:** సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్

**అర్హతలు:**

- **సబ్ ఇన్‌స్పెక్టర్:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 20- 28 ఏండ్ల మధ్య ఉండాలి.
- **కానిస్టేబుల్:** గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి ఉత్తీర్ణత లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 18- 28 ఏండ్ల మధ్య ఉండాలి.
- నోట్: రెండు పోస్టులకు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ), ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ (పీఈటీ), ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ (పీఎంటీ) ద్వారా

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 15 నుంచి
**చివరితేదీ:** మే 14
**వెబ్‌సైట్:** https://rrbsecunderabad.gov.in
**నోట్:** పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను త్వరలో ఆర్ఆర్‌బీ విడుదల చేయనున్నది.

## ఇండియన్ నేవీలో...

***ఇండియన్ నేవీలో షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)- ఐటీ జూన్ 24 కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.***

- **పోస్టులు:** ఎస్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)
- **మొత్తం ఖాళీలు:** 15
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో ఇంగ్లిష్ సబ్జెక్టు పదోతరగతి/ఇంటర్ ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఎమ్మెస్సీ/బీఈ లేదా బీటెక్ లేదా ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లేదా ఐటీ లేదా తత్సమాన) కోర్సు ఉత్తీర్ణత లేదా బీసీఏ/బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ)తోపాటు ఎంసీఏ ఉత్తీర్ణులు అర్హులు.
- **నోట్:** అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. దీనితోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **ఎంపిక:** దరఖాస్తు చేసిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ ద్వారా
- శిక్షణ: ఎంపికైన అభ్యర్థులకు లెఫ్టినెంట్ ర్యాంక్ హోదాలో ఉద్యోగావకాశం కల్పిస్తారు. ఎజిమలలోని ఐఎన్ఏలో శిక్షణ ఇస్తారు.
- ప్రొబేషనరీ పీరియడ్: రెండేండ్లు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 12
- వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in




---

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### టీఎస్ఈఆర్‌సీలో...

**హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టీఎస్ఈఆర్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 28
- **పోస్టులు:** జాయింట్ డైరెక్టర్/ఇంజినీర్, డిప్యూటీ డైరెక్టర్/ట్రాన్స్‌మిషన్, డిప్యూటీ డైరెక్టర్/డిస్ట్రిబ్యూషన్, లా, లీగల్ ప్రొసీజర్స్, టారిఫ్, అకౌంట్స్ ఆఫీసర్, లైబ్రేరియన్, స్టెనో కమ్ కంప్యూటర్ ఆపరేటర్, క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, పర్సనల్ అసిస్టెంట్లు, రిసెప్షనిస్ట్, ఆఫీస్ సబార్డినేట్స్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 1
- **వెబ్‌సైట్:** https://tserc.gov.in

### ఎన్ఐఎంఎస్ఎంఈలో..

**హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐఎంఎస్ఎంఈ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** డైరెక్టర్, ఫ్యాకల్టీ మెంబర్, అసోసియేట్ ఫ్యాకల్టీ మెంబర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మార్చి 29
- **వెబ్‌సైట్:** https://www.nimsme.org

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. కరెంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# ఎవరి పతనం తర్వాత కాకతీయులు సర్వ స్వతంత్రులయ్యారు?

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ స్టడీస్



1. కింది వాటిలో గరిష్ఠ స్థాయిలో బాష్పీభవనం ఎక్కడ జరుగుతుంది?
1) మొక్కల్లో 2) మహాసముద్రాలు
3) నదులు 4) మానవ శరీరం

2. గాలిలోని తేమ భూమి మీదకు చేరటాన్ని ఏమంటారు?
1) బాష్పీభవనం 2) అవపాతం
3) ద్రవీభవనం 4) బాష్పోత్సేకం

3. వాతావరణంలో ఏవి ఎక్కువగా ఉంటే చెమట, ఉక్కపోతలతో అసౌకర్యంగా ఉంటుంది?
1) ఆర్ద్రత, అవపాతం
2) ఆర్ద్రత, ఉష్ణోగ్రత
3) ఆర్ద్రత, వాయువులు
4) ఆర్ద్రత, మేఘాలు

4. వర్షాలు అధికంగా ఎక్కడ కురుస్తాయి?
1) ధృవాలు 2) భూభాగాలపై
3) ఎడారుల్లో 4) సముద్రాలపై

5. వర్షపాతాన్ని కొలిచే పరికరం పేరు?
1) వర్ష మాపకం 2) వర్ష సూచిని
3) రెయిన్ క్లాక్ 4) రెయిన్ మీటర్

6. యురేషియా అని ఏ రెండు ఖండాలను కలిపి పిలుస్తారు?
1) యూరప్, ఆస్ట్రేలియా
2) యూరప్, ఆసియా
3) యూరప్, అమెరికా
4) యూరప్, ఆఫ్రికా

7. కాకస్ పర్వతాలు ఏ రెండు సముద్రాల మధ్య నెలకొని ఉన్నాయి?
1) కాస్పియన్-నల్ల సముద్రాలు
2) కాస్పియన్-ఎర్ర సముద్రాలు
3) నల్ల సముద్రం-మధ్యధరా సముద్రాలు
4) నల్ల సముద్రం-ఉత్తర సముద్రం

8. కింది వాటిలో పెద్ద సరస్సులాంటి సముద్రం?
1) నల్ల సముద్రం 2) ఎర్ర సముద్రం
3) మధ్యధరా సముద్రం
4) కాస్పియన్ సముద్రం

9. స్కాండినేవియా ద్వీపకల్పంలోని భాగం?
1) నార్వే 2) స్వీడన్
3) ఇంగ్లండ్ 4) 1, 2

10. కింది వాటిలో అతి పెద్ద గల్ఫ్ సముద్రం?
1) బాల్టిక్ సముద్రం
2) ఉత్తర సముద్రం
3) మధ్యధరా సముద్రం
4) గల్ఫ్ ఆఫ్ ఏడెన్

11. 1750లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన దేశం?
1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్
3) స్పెయిన్ 4) పోర్చుగల్

12. పశ్చిమ పవనాలు ఏ రకమైన గాలులు?
1) శీతల 2) అతి శీతల
3) తేమ 4) పొడి

13. యూరప్‌లోని పశ్చిమతీర జలాలను చలికాలంలో గడ్డకట్టకుండా సహకరించేది?
1) ఈక్వెడార్ స్ట్రీమ్
2) ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్
3) బెంగ్యులా ప్రవాహం
4) లారెన్షియం డ్రిఫ్ట్

14. మధ్యధరా రకపు శీతోష్ణస్థితి ఐరోపాలో ఎక్కడ ఉంది?
1) దక్షిణ ఐరోపా 2) ఉత్తర ఐరోపా
3) తూర్పు ఐరోపా
4) పశ్చిమ ఐరోపా

15. అమెరికాను చేరుకున్న మొదటి యూరోపియన్?
1) హెన్రీ 2) వాస్కోడిగామా
3) డయాజ్ 4) కొలంబస్

16. కొలంబస్ అమెరికాలోని ఏ ప్రాంతం చేరుకున్నాడు?
1) కెనడా తీరం 2) మెక్సికో తీరం
3) బ్రెజిల్ తీరం
4) పశ్చిమ ఇండస్ దీవులు

17. ప్రపంచంలో అతిపెద్ద బంగారం, వజ్రాల గని ఏ ఖండంలో ఉంది?
1) ఆసియా 2) ఆఫ్రికా
3) ఐరోపా 4) ఆస్ట్రేలియా

18. ఆఫ్రికా ఉత్తర భాగంలో ఉన్న గొప్ప ఎడారి?
1) కలహారి 2) అటకామా
3) సహారా 4) సొనారస్

19. కర్కట, మకర రేఖల మధ్య గల మండలం?
1) శీతల మండలం
2) సమశీతోష్ణ మండలం
3) అతిశీతల మండలం
4) ఉష్ణ మండలం

20. అయన రేఖా మండలం ఏ రెండు రేఖల మధ్య కలదు?
1) కర్కట రేఖ, అంటార్కిటిక్ వలయం
2) కర్కట రేఖ, భూమధ్య రేఖ
3) కర్కట రేఖ, మకర రేఖ
4) భూమధ్య రేఖ, ఆర్కిటిక్ వలయం

21. ఆఫ్రికాలోని గడ్డి భూములకు గల పేరు?
1) పంపాలు 2) సవన్నాలు
3) స్టెప్పీలు 4) ఏనుగు గడ్డి భూములు

22. భారతదేశానికి వాస్కోడిగామా చేరుకున్న సంవత్సరం?
1) 1492 2) 1498
3) 1502 4) 1507

23. ఆఫ్రికా ప్రజలను బానిసలుగా మార్చి ఏ ఖండానికి తీసుకెళ్లారు?
1) ఐరోపా 2) అమెరికా
3) ఆసియా 4) ఆస్ట్రేలియా

24. సూడాన్‌ను వలసగా మార్చుకున్న దేశం?
1) బెల్జియం 2) ఫ్రాన్స్
3) బ్రిటన్ 4) ఇటలీ

25. ఆఫ్రికా దేశాల్లో వలసగా మారని దేశం?
1) జైరే 2) నమీబియా
3) కామెరూన్ 4) ఇథియోపియా

26. పశ్చిమ యూరప్ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సముద్ర ప్రవాహం?
1) ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్
2) బెంగ్యులా 3) కురోషివో
4) ఈక్వెడార్ స్ట్రీమ్

27. నైరుతి ఐరోపా నుంచి అమెరికా తూర్పు తీరానికి వీచే పవనాలు?
1) పశ్చిమ పవనాలు
2) వ్యాపార పవనాలు
3) రుతు పవనాలు
4) స్థానిక పవనాలు

28. మహానది జన్మ స్థలం?
1) మహాబలేశ్వరం 2) సిహావా
3) అమర కంతక్
4)వరాహ పర్వతాలు

29. తుంగభద్రానది జన్మించే పర్వతాలు?
1) మానస సరోవరం
2) బ్రహ్మగిరి కొండలు
3) అమర్ కంతక్
4) వరాహ పర్వతాలు

30. తూర్పు, పడమరలుగా భారతదేశ వెడల్పు?
1) 3,214 కి.మీ 2) 29,200 కి.మీ
3) 2,933 కి.మీ 4) 328 కి.మీ

31. భారతదేశంలో పగలు 12 గం. అయితే ఇంగ్లండ్‌లో ఎంత సమయం అవుతుంది?
1) ఉ.5 1/2 గం. 2) ఉ.6 1/2 గం.
3) సా.5 1/2 గం.
4) సా.6 1/2 గం.

32. గంగా, సింధు మైదానంలో టెరాయి ప్రాంతం అంటే?
1) ఎడారి ప్రాంతం
2) సచ్ఛిద్ర మండలం
3) చిత్తడి ప్రదేశం
4) నవీన ఒండలి మైదానం

33. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం?
1) అరోమకొండ 2) అనైముడి
3) మహేంద్రగిరి 4) దొడబెట్ట

34. భారతదేశంలో అత్యంత పొడవైన కాల్వ?
1) జవహర్‌లాల్ నెహ్రూ కాల్వ
2) లాల్ బహదూర్ శాస్త్రి కాల్వ
3) సరస్వతి కాల్వ
4) ఇందిరాగాంధీ కాల్వ

35. లక్షదీవులు ఏ విధంగా ఏర్పడ్డాయి?
1) అగ్నిపర్వత చర్యల ద్వారా
2) ప్రవాళ భిత్తికల ద్వారా
3) సంపీడన శక్తుల ద్వారా
4) అవక్షేప చర్యల ద్వారా

36. ఎల్లోరాలోని 15వ నెంబర్ గుహలోని నరసింహ చిత్రం ఏ రాజుల కాలం నాటిది?
1) పల్లవులు 2) పశ్చిమ చాళుక్యులు
3) గుప్తులు 4) రాష్ట్రకూటులు

37. గూర్జర ప్రతీహార హరిశ్చంద్రుడు ఏ వర్ణానికి చెందినవారు?
1) బ్రాహ్మణ 2) క్షత్రియ
3) వైశ్య 4) శూద్ర

38. ప్రతీహార నాగభట్టుచే ఓడించబడ్డ కనోజ్ పాలకుడు?
1) హలాయుధుడు 2) చక్రాయుధుడు
3) ఇంద్రాయుధుడు 4) భోజుడు

39. త్రైపాక్షిక పోరాటం ఏ ప్రాంతం కోసం జరిగింది?
1) మగధ 2) కనోజ్
3) ఇంద్రప్రస్థ 4) పానిపట్టు

40. క్రీ.శ. 997-1030 మధ్య కాలంలో మధ్య ఆసియా నుంచి భారతదేశంపై దాడులు చేసిన ముస్లిం పాలకుడు?
1) మహ్మద్ ఘోరి
2) మహ్మద్ గజనీ
3) మహమ్మద్‌బిన్ ఖాసిం
4) మహ్మద్ బిన్ తుగ్లక్

41. 1192లో పృథ్వీరాజ్ చౌహాన్‌ను ఓడించినవారు?
1) మహ్మద్ గజనీ
2) మహ్మద్ ఘోరి
3) మహ్మద్ బిన్ తుగ్లక్
4) మహ్మద్ బిన్ ఖాసిం

42. చోళుల కాలంలో ఏ విగ్రహాల తయారీ ప్రసిద్ధి చెందింది?
1) కాంస్య 2) వెండి
3) బంగారం 4) ఇనుము

43. గంగైకొండ చోళపురం దేవాలయం నిర్మించినది?
1) రాజరాజు 2) కులోత్తుంగ చోళుడు
3) రాజేంద్రచోళ
4) విజయాలయుడు

44. చోళులు, బ్రాహ్మణులకు దానం చేసిన భూమికి గల పేరు?
1) శాలభోగ 2) వెల్లన్ వాగై
3) బ్రహ్మదేయ 4) దేవదాన

45. ప్రతీహార నాగభటునిచే ఓడించిన అనార్త అనే ప్రాంతం ఎక్కడ ఉంది?
1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్
3) గుజరాత్ 4) తెలంగాణ

46. కావేరి డెల్టా ప్రాంతాన్ని పరిపాలించిన పల్లవుల సామంతుడు?
1) చోళులు 2) ముత్తరాయర్‌లు
3) రాష్ట్రకూటులు 4) పాండ్యులు

47. పెరియ పురాణం ఏ కాలానికి చెందినది?
1) క్రీ.శ. 9వ శతాబ్దం
2) క్రీ.శ. 10వ శతాబ్దం
3) క్రీ.శ. 11వ శతాబ్దం
4) క్రీ.శ. 12వ శతాబ్దం

48. 1000 నుంచి 1350 మధ్య కాలానికి చెందిన కథను గుర్తించండి?
1) పల్నాటి వీరుల కథ
2) కాటమరాజు కథ
3) సమ్మక్క సారక్క కథ
4) పైవన్నీ

49. రుద్రమదేవి పాలనా కాలం గుర్తించండి?
1) 1116-1157 2) 1158-1195
3) 1199-1262 4) 1262-1289

50. రుద్రమదేవి కాలంలో ఏపీని సందర్శించిన ఇటలీ యాత్రికుడు?
1) నికోలో కాంటే 2) మార్కోపోలో
3) పేయిజ్ 4) అబ్దుల్ రజాక్

51. కాకతీయుల పాలన అంతం చేసిన ఢిల్లీ సుల్తాన్?
1) మహ్మద్ బిన్ తుగ్లక్
2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) ఫిరోజ్ షా తుగ్లక్ 4) బాల్బన్

52. కాకతీయుల పాలనలో మోటుపల్లి రేవును సందర్శించిన విదేశీ యాత్రికుడు?
1) ఫాహియాన్ 2) ఇత్సింగ్
3) నికోలో కాంటే 4) మార్కోపోలో

53. క్రీ.శ. 14వ శతాబ్దంలో పల్నాటి వీరుల చరిత్రను రచించినవారు?
1) బాల చంద్రుడు 2) పోతన
3) శ్రీనాథుడు 4) ఎర్రన

54. ఎవరి పతనం తర్వాత కాకతీయులు సర్వ స్వతంత్రులయ్యారు?
1) విజయనగర రాజులు
2) ఢిల్లీ సుల్తానులు
3) పశ్చిమ చాళుక్యులు
4) చోళులు

55. ఇటలీ యాత్రికుడు మార్కోపోలోచే విశేషంగా కీర్తించబడిన భారతీయ ఉత్పత్తి?
1) పట్టు వస్త్రాలు
2) నూలు వస్త్రాలు 3) ఉన్ని వస్త్రాలు
4) రసాయన వస్త్రాలు

56. విజయనగర సామ్రాజ్యం స్థాపించిన సంవత్సరం?
1) 1333 2) 1336
3) 1343 4) 1347

57. బహమనీ రాజ్యం ఐదు రాజ్యాలుగా విడిపోయిన కాలం?
1) 1480-1520 2) 1489-1520
3) 1500-1530 4) 1490-1520

58. అబ్దుల్ రజాక్ విజయనగరానికి వచ్చినప్పుడు విజయనగర పాలకుడు?
1) మొదటి దేవరాయలు
2) రెండో దేవరాయలు
3) శ్రీకృష్ణ దేవరాయలు
4) అళియ రామరాయలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 2 | 4. 3 |
| 5. 1 | 6. 2 | 7. 1 | 8. 4 |
| 9. 4 | 10. 1 | 11. 2 | 12. 3 |
| 13. 2 | 14. 1 | 15. 4 | 16. 4 |
| 17. 2 | 18. 3 | 19. 4 | 20. 3 |
| 21. 2 | 22. 2 | 23. 2 | 24. 3 |
| 25. 4 | 26. 1 | 27. 2 | 28. 2 |
| 29. 4 | 30. 3 | 31. 2 | 32. 3 |
| 33. 1 | 34. 4 | 35. 2 | 36. 4 |
| 37. 1 | 38. 2 | 39. 2 | 40. 2 |
| 41. 1 | 42. 1 | 43. 3 | 44. 3 |
| 45. 3 | 46. 2 | 47. 4 | 48. 4 |
| 49. 4 | 50. 2 | 51. 1 | 52. 4 |
| 53. 3 | 54. 3 | 55. 2 | 56. 2 |
| 57. 2 | 58. 2 | | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ,ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్